జాతరకు దారేది ?

వాగులో అదుపు తప్పి పడిపోయిన ద్విచక్ర వాహనదారుడు

గోవిందరావుపేట, జనవరి 21 : మండలంలోని రాఘవపట్నం శివారు జంపన్నవాగుపై ఉన్న హైలెవల్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత వానకాలంలో కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి కోతకు గురైన విషయం తెలిసిందే.. దీనిని ఆనుకొని ఉన్న రోడ్డు ఇరువైపులా కొట్టుకుపోవడంతో ఆరు నెలలుగా రాఘవపట్నం-నార్లాపూర్ వెళ్లే మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభుత్వం మరమ్మతులు చేపట్టినా వేగంగా జరుగడంలేదు. ఫిబ్రవరిలో మేడారం మహా జాతర ఉండడం తో భక్తులు ముందస్తు మొక్కులకు వస్తున్నా రు. బ్రిడ్జి మరమ్మతులో ఉన్న విషయం తెలియక

- పూర్తికాని రాఘవపట్నం బ్రిడ్జి మరమ్మతులు
- జాతర సమీపిస్తున్నా నత్తనడకన పనులు

గోవిందరావుపేట దాటిన అనంతరం పెట్రోల్ బంక్ నుంచి రాఘవపట్నం మీదుగా మేడారానికి వస్తున్నారు. ఈ క్రమంలో సు దూర ప్రాంతాల నుంచి కారు, బస్సు, ఆటో లాంటి వాహనాల్లో వచ్చే భక్తులు బ్రిడ్జి వద్దకు వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. దారి లేకపోవడంతో మూడు కిలోమీటర్లు తిరిగి వెళ్లి జాతీయ రహదారి మీదుగా పస్రా-మేడారం వైపుగా రాకపోకలు కొనసాగిస్తున్నారు. ద్విచక్రవాహనదారులు వాగులో నుంచే వెళ్తున్నారు. ఇసుక ఎక్కువగా ఉండడంతో వాగు దాటే క్రమంలో అదుపుతప్పి కిందపడిపోతున్నారు. కనీసం రాఘవపట్నం వచ్చేందుకు జాతీయ రహదారి పక్కన ఉన్న పెట్రోల్ బంక్ వద్ద 'బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. వాహనాలకు ప్రవేశం లేదు' అనే సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి మరమ్మతులు పూర్తి చేసి, పెట్రోల్ బంక్ వద్ద బోర్డును ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.



పారిశుధ్య పనులు చేస్తున్న కూలీలు

ముమ్మరంగా పారిశుధ్య పనులు

తాడ్వాయి, జనవరి 21: మేడారం జాతర పరిసరాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జాతరకు మరికొన్ని రోజుల సమయం ఉన్నప్పటికీ ముం దస్తుగా భక్తులు తరలివస్తుండడంతో పారిశుధ్యం పేరుకుపోతున్నది. మేడారం జీపీ కార్యదర్శి సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం గద్దె ల పరిసరాలు, జంపన్నవాగు, చిలకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతా ల్లో కూలీ లు చెత్తను తొలగించారు. నిత్యం భక్తులు వ స్తుండడంతో రాజమండ్రి నుంచి 100 మంది కూలీలను తీసుకువచ్చినట్లు ఈవో తెలిపారు.

కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన రోడ్డు

గట్టమ్మ కెనాల్ మీదుగా డైవర్షన్ రోడ్డు

ములుగురూరల్, జనవరి 21 : మేడారం మహాజాతర నేపథ్యంలో ఆదిదేవత గట్టమ్మ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఆలయ సమీపంలోని స్వాగత తోరణం వద్ద కెనాల్ నుంచి పాత బండారుపల్లి రోడ్డును డైవర్షన్ రోడ్డుగా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆదివారం రోడ్డు చదును పనులను పూర్తి చేశారు. ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఎస్సై వెంకటేశ్వర్, పీఆర్ ఏఈ అజిత్ రోడ్డు పనులను పరిశీలించారు. మేడారం వెళ్లే భక్తులు మొదట గట్టమ్మకు మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. ఈ క్రమంలో ఆలయం వద్ద వాహనాలు పెద్దఎత్తున నిలిపే అవకాశం ఉన్నందున ఈ రోడ్డును అందుబాటులోకి తీసుకువచ్చారు. కెనాల్ మీదుగా వెళ్లే ఈ దారి నేరుగా గట్టమ్మ దేవాలయం పక్కన్న ఉన్న హరిత గట్టమ్మ వద్దకు చేరుకుంటుంది. ఇక్కడ వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు.

భక్తులతో కిక్కిరిసిన గట్టమ్మ ఆలయం

గట్టమ్మ దేవాలయం భక్తులతో కిక్కిరిసింది. ఆదివారం సెలువు కావడంతో మేడారానికి భక్తులు వస్తున్నారు. ఈ క్రమంలో మార్గ మధ్యంలోని మొదటి మొక్కుల తల్లి గట్టమ్మకు మొక్కులు చెల్లించారు. ఆలయ ఆవరణలో ఉన్న సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద పసుపు, కుంకుమ సమర్పించి మేడారానికి తరలివెళ్లారు.

గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ

మేడారం జనమయం..

- తల్లుల దర్శనానికి పెరుగుతున్న భక్తుల తాకిడి
- రద్దీగా మారుతున్న జాతర పరిసరాలు

తాడ్వాయి, జనవరి 21 : సమ్మక్క-సారలమ్మ దర్శనానికి భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. మహా జాతరకు మరికొద్ది రోజుల సమయమే ఉండడంతో ముందస్తుగా మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం ఒక్క రోజే సుమారు లక్ష మందికి పైగా తరలివచ్చినట్లు దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి గద్దెల వద్దకు చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు తల్లులను దర్శించుకున్నారు. జాతర పరిసరాల్లో ఎటు నాలుగు కిలోమీటర్ల దూరం వరకు భక్తులు విడిది చేశారు. భక్తుల వాహనాలతో మేడారం రద్దీగా మారింది.

వాహనాల మళ్లింపు

అమ్మవార్ల దర్శనానికి వేలాది మంది భక్తులు తరలి రావడంతో పోలీసులు వాహనాలను మళ్లించారు. భక్తులకు దర్శనంలో ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారు. జంపన్నవాగు దాటిన అనంతరం హరితహోటల్ దగ్గరి వరకు వాహనాలను అనుమతిస్తూ పార్కింగ్ ప్రదేశాలకు మళ్లిస్తున్నారు. అక్కడి నుంచి కాలినడకన భక్తులు అమ్మవార్ల దర్శనానికి వెళుతున్నారు. వాహనాలను గద్దెల వరకు అనుమతిస్తే ట్రాఫిక్ జామ్ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో పోలీసులు వాహనాలను హరిత హోటల్ ముందున్న పార్కింగ్‌తో పాటు గద్దెల వెనకాల మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్‌కు తరలిస్తున్నారు. మధ్యాహ్నంలో వాహనాల సంఖ్య పెరుగడంతో సుమారు అరగంట పాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో పోలీసులు క్లియర్ చేశారు.

ఎత్తు బంగారం కోసం చిన్నారికి తులాభారం

భక్తులకు క్లాత్ సంచులను అందజేస్తున్న పీవో

ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలి

- ఐటీడీఏ పీవో అంకిత్
- జూట్ బ్యాగులు వినియోగించాలని మేడారంలో ర్యాలీ

తాడ్వాయి, జనవరి 21 : ప్లాస్టిక్ నిషేధానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. ప్లాస్టిక్ రహిత మేడారం జాతర నిర్వహించాలని కోరుతూ ఆదివారం 'ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులతో అమ్మవార్ల గద్దెల నుంచి జంపన్నవాగు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి పూజారులకు జూట్ బ్యాగులు, క్లాత్ సంచులు అందజేశారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలతో కూడిన బ్యానర్‌ను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. జాతరకు వచ్చే భక్తులు జూట్, బట్ట సంచులు తీసుకురావాలని, ప్లాస్టిక్ నిషేధానికి నడుం బిగించాలని కోరారు. అనంతరం భక్తులకు బట్ట సంచులను అందజేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన

జాతర పరిసరాల్లో అభివృద్ధి పనులను పీవో అంకిత్ పరిశీలించారు. జంపన్నవాగులో ఇసుక చదును పనులతో పాటు బ్యాటరీ ఆఫ్ ట్యూప్స్ ఏర్పాటు, జంపన్నవాగు ప్రాంతంలోని పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ నిర్వహణ తదితర పనులను పరిశీలించారు. అనంతరం ఆదివాసీ మ్యూజియాన్ని సందర్శించి పెయింటింగ్ పనుల్లో అధికారుల పర్యవేక్షణ ఉండాలని, నాణ్యతాప్రమాణాలు పాటించాలని అసిసెంట్ క్యూరేటర్, టెక్నికల్ క్యూరేటర్‌లను ఆదేశించారు. ఎన్‌పీడీఎల్, పీఆర్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిపై ఆరా తీశారు. ఏపీవో వసంతరావు, మేడారం ఈవో రాజేంద్రం, ఏటీడీవో దేశీరామ్, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **BHUPALPALLY Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **DUNDRA VANITHA, W/o. SAMPATH,** Resident of Veshalapalli, Bhupalpally, Jayashankar by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్టారు కార్యాలయము వరంగల్, ఉప జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము జయశంకర్ భూపాలపల్లి, జిల్లా: జయశంకర్ భూపాలపల్లి, మండల ప్రజా పరిషత్ మరియు మండలము భూపాలపల్లి, గ్రామ పంచాయితి: జంగేడు శివారులోని సర్వే నెం. 595/అ గా గల 242 చ.గ.ల ఖాళీ నివేశిత స్థలంను నీకు ఉచితముగా ఇచ్చి మీ స్వాధీనపరచడమైనది. సదరు ఆస్థి యొక్క హద్దులు: తూర్పు: 40 ఫీట్ల రోడ్డు, పడమర: గిఫ్టు ఇచ్చినవారి భూమి, ఉత్తరము: కొమ్మనవేని నర్సయ్య గారి ఇంటి స్థలం, దక్షిణము: కీర్తి సదానందం గారి ఇంటి స్థలం.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **BHUPALPALLY Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **KALUVACHARLA RAVI KUMAR, S/o. RAJAIAH,** Resident of Venkatraopally, Chityala, Jayashankar by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మండలం భూపాలపల్లి, మండల ప్రజాపరిషత్ భూపాలపల్లి, జిల్లా ప్రజా పరిషత్ వరంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, ఉప జిల్లా ములుగు, ఏరియాకు చెందిన భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని, మౌ.జే. జంగేడు శివారులోని సర్వే నెం. 357/B లో విక్రయించిన నివాస ప్లాటు మొత్తం విస్తీర్ణం: 181.5 చ.గ.ల లేక 151.75 చ.మీ.లు గలది. హద్దులు: ఉత్తరం: జడ్.పి. రోడ్ జంగేడు, దక్షిణం: బండారు రాజయ్య గారి ప్లాట్, తూర్పు: ఇతరుల భూమి, పడమర: బలాపురం రమణ చారి గారి ప్లాట్.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

మల్లూరులో భక్తుల పూజలు

మంగపేట, జనవరి 21 : మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారికి తిలతైలాభిషేకం చేసి, పట్టు వస్త్రా లు, పూలదండలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయానికి వచ్చి న భక్తులు ముందుగా చింతామణి జలపాతాన్ని సందర్శించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

గర్భగుడి ఎదుట భక్తులు

వామ్మో.. ఇదేం కంపు

- గట్టమ్మ వద్ద అధ్వానంగా మరుగుదొడ్లు
- నిర్వహణ సరిగా లేక ఇబ్బందులు భక్తులు

ములుగురూరల్, జనవరి 21 : గట్టమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన మరుగుదొ డ్ల నిర్వహణ సరిగా లేక కంపుకొడుతున్నాయి. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పురుషుల టాయిలెట్లు మరీ అధ్వానంగా ఉన్నాయి. గత జాతర సమయంలో సులభ్ కాంప్లెక్స్‌లో మొత్తం ఎనిమిది మరుగుదొడ్లతో పాటు మూత్రశాలలను నిర్మించారు. ఇందులో నాలుగు మరుగుదొడ్లు, నాలుగుమూత్రశాలలు వినియోగంలోకి తెచ్చారు. మిగతా వాటిని వినియోగించకుండా ప్లెక్సీ ఏర్పాటు చేశారు. మరుగుదొడ్లు సరిగా లేక జాతరకు వచ్చే భక్తులు అవస్థలు పడుతున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా మరుగుదొడ్ల వాడకం, పరిశుభ్రతపై దృష్టి సారించాల్సిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఇటుగా చూడడం మానేశారనే ఆరోపణలున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు గట్టమ్మ పరిసరాలను పరిశీలించినట్లు ఫొటోలు దిగి వెళ్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని భక్తులు కోరుతున్నారు.

నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్డి , టాయిలెట్

రామప్పలో విద్యార్థుల సందడి

రామప్ప, లక్నవరంలో పర్యాటకుల సందడి

గోవిందరావుపేట/ వెంకటాపూర్, జనవరి 21 : రామప్ప, లక్నవరానికి ఆదివారం పర్యాటకులు భారీగా తరలివచ్చారు. మేడారం అమ్మవార్ల దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో భక్తులు పర్యాటక కేంద్రాలను సందర్శిస్తున్నారు. లక్నవరంలో వేలాడే వంతెనలపై నడుస్తూ ఫిదా అయ్యారు. సరస్సులో బోటింగ్ చేస్తూ ఎంజాయ్ చేశారు. రామప్పలో రామలింగేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంపై ఉన్న శిల్పకళను చూసి సంబురపడ్డారు. ఆలయ చరిత్ర, విశిష్టతను గైడ్స్ వారికి వివరించారు.

'హక్కులను కాలరాస్తే సహించేది లేదు'

ములుగు రూరల్, జనవరి 21 : గ్రామ పంచాయతీకి ఉన్న హక్కులను గట్టమ్మ దేవాలయ పూజారులు కాలరాస్తే సహించేది లేదని జాకారంసర్పంచ్ దాసరి రమేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూజారులు, అధికారులు జాకారం గ్రామస్తుల సమక్షంలో సమావేశం నిర్వహించిన అనంతరం టెండర్ ప్రకటన ఇవ్వాలని తీర్మానించినట్లు చెప్పారు. పాలకవర్గ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ డీఎల్‌పీవో, డీపీవో, ఆర్డీవోలను బెదిరింపులకు గురిచేసేలా పూజారులు ప్రకటన విడుదల చేయడం సరికాదన్నారు. నెల రోజులుగా గట్టమ్మ తల్లికి కానుకల రూపంలో బంగారం, వెండి, విదేశీ కరెన్సీ, నగదు వస్తే పూజారులే తీసుకుంటున్నారని, 23 నెలల పాటు కొబ్బరి కాయలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. నెల రోజుల కోసం జీపీ ద్వారా టెండర్లు పెట్టి దుకాణాలు ఏర్పాటు చేస్తామంటే పూజారుల సంఘం నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈ నెల 29న జీపీ కార్యాలయ ఆవరణలో 16 రకాల దుకాణాలకు టెండర్లను నిర్వహిస్తున్నామని, దుకాణాలు ఏర్పాటు చేసే వారు ఈ నెల 28 వరకు డీడీలు తీసి జీపీ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

రేగొండ, జనవరి 21 : భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన బండి మురళి (28) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై ఎన్ రవికుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. చిట్యాలకు చెందిన మురళికి రేగొండ మండలం పెద్దంపల్లికి చెందిన మౌనికతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మురళి కొంత కాలంగా మద్యానికి బానిసై భార్యతో తరచూ గొడవ పడుతున్నాడు. భార్య మౌనిక నెల రోజుల క్రితం తల్లిదండ్రుల వద్దకు వచ్చి ఉంటుంది. పెద్దంపల్లికి శనివారం మురళి వచ్చి గ్రామ శివారులో పురుగుల మందు తాగాడు. స్థానికుల సమాచారం మేరకు అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి తల్లి బండి వనమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీనియర్ జర్నలిస్టు రాచర్ల ప్రభాకర్ మృతి

కృష్ణకాలనీ, జనవరి 21 : భూపాలపల్లిలో జర్నలిస్టుగా కొనసాగుతున్న రాచర్ల ప్రభాకర్ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జర్నలిస్టు, కుల సంఘాల నాయకులు, పార్టీల నాయకులు ప్రభాకర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

KUDA PLOTS FOR SALE

★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

PLOT FOR SALE

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255
NT-320381

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్; డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మృతుల కుటుంబాలకు జడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

గోవిందరావుపేట/ తాడ్వాయి, జనవరి 21 : గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లో మృతి చెందిన పలువురి కుటుంబాలను ములుగు జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ఆదివారం పరామర్శించారు. బీఆర్ఎస్ గోవిందరావుపేట మండల అధ్యక్షుడు సూరపనేని సాయిబాబు తండ్రి విజయసారథి ఇటీవల మృతి చెందగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఊకె వీరస్వామి, బుచ్చమ్మ కుటుంబాలను పరామర్శించారు. వీరస్వామి కుటుంబానికి 50 కిలోల బియ్యం, బుచ్చమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. కోఆప్షన్ సభ్యులు బాబర్, ప్రధాన కార్యదర్శి నర్సింహానాయక్, సీనియర్ నాయకులు కీర్తి రవి, సురేశ్‌నాయక్, శ్రీనివాస్‌రావు, సర్పంచ్ మౌనిక, నాయకులు జగదీశ్, శ్రీనివాస రెడ్డి, నర్సింగరావు, కన్నయ్య, నర్సయ్య, సారయ్య, చంద్రయ్య, జగన్, రాంబాబు, రమేశ్, నారాయణ, సాగర్ ఉన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, నాయకులు

పెసా గ్రామసభ రద్దు చేసి విచారణ చేపట్టాలి

వాజేడు, జనవరి 21 : మండలంలోని భీమవరంలో నిర్వహించాల్సిన పెసా గ్రామ సభను భువనపల్లిలో ఈ నెల 18న అధికారులు ఏకపక్షంగా నిర్వహించారని తక్షణమే ఆ సభను రద్దు చేసి విచారణ చేపట్టాలని ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక నాయకులు పునెం రామచంద్రరావు డిమాండ్ చేశారు. భీమవరం గ్రామాన్ని ఆదివారం సందర్శించిన నాయకులు గ్రామస్తులతో మాట్లాడారు. భువనపల్లి, భీమవరం రెండు పెసా హ్యాబిటేషన్లు అయినపట్టికీ అధికారులు ఒక్కటే హాబిటేషన్‌గా మార్చి గ్రామ సభ నిర్వహించారని, దానిని రద్దు చేసి భీమవరంలో ప్రత్యేకంగా సభ నిర్వహించాలని కోరారు. విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు చింత సోమరాజు, పీర్ల మల్లి కార్జునరావు, గ్రామస్తులు బందం లక్ష్మి, ధనమ్మ, నీలక్క, అరుణకుమారి, మనోజ్, కుర్సం శాంత, చందర్‌రావు, రామారావు, గున్నక్క, సుబ్బయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

ఓటరు నమోదు వివరాలు అందజేయాలి

ఓటరు నమోదు వివరాలను తెలుసుకుంటున్న ఆర్డీవో రమాదేవి

భూపాలపల్లి రూరల్/ రేగొండ/ కాటారం/ మహదేవపూర్, జనవరి 21: ప్రత్యేక ఓటరు నమోదు వివరాలను ప్రతి రోజూ అందజేయాలని భూపాలపల్లి ఆర్డీవో రమాదేవి, రేగొండ, కాటారం, మహదేవపూర్ తహసీల్దార్లు సత్యనారాయణస్వామి, నాగరాజు, లక్ష్మీరాజయ్య సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం ఆర్డీవో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి ఓటరు నమోదు వివరాలను బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట భూపాలపల్లి తహసీల్దార్, సిబ్బంది ఉన్నారు. కాటారం మండలం కాటారం, గారెపల్లి గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. మహదేవపూర్‌లో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపు ఆదివారం ముగిసినట్లు తహసీల్దార్ తెలిపారు. కొందరు కొత్త ఓటరుగా నమోదు చేసుకోగా, మరికొందరు సవరణలకు దఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఆర్ఐ జగన్మోహన్‌రెడ్డి, రఘు, బీఎల్‌వోలు ఉన్నారు.

భూపాలపల్లిలో బ్లాక్‌లు పెంచుతాం

- కార్మికుల పిల్లలకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తాం
- సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం

భూపాలపల్లి రూరల్, జనవరి 21: భూపాలపల్లి సింగరేణి ఏరియాలో బ్లాక్ పెంచి ఉత్పత్తిని పెంచుతామని సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం అన్నారు. అంబేద్కర్ స్టేడియంలో జీఎం బళ్లారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఐఎల్ ఇంటర్ కంపెనీ హాకీ టోర్నమెంట్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి సీఎండీ బలరాం, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ముందుగా భూపాలపల్లి ఏరియా దవాఖాన, ఓసీ-3, ఓసీ-2 గనులను సీఎండీ పరిశీలించారు. జిల్లా కేంద్రంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు అంబేద్కర్ స్టేడియానికి చేరుకోగా స్కౌట్స్ అండ్ గైడ్స్ కలర్ పార్టీ ద్వారా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే భూపాలపల్లి ఓసీ బాధితుల సమస్యలను తీర్చుతామని తెలిపారు. కార్మికుల పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో సింగరేణి అభివృద్ధికి కృషి చేస్తామని, సింగరేణి నిధులతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఎండీని కోరారు. అనంతరం ప్రథమ బహుమతి సాధించిన ఎస్‌సీసీఎల్, ద్వితీయ బహుమతి సాధించిన ఎన్‌సీఎల్ టీంలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్‌వీకే శ్రీనివాస్, ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య, ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీరా తుకారాం, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కే రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న బలరాం, ఎమ్మెల్యే

జామా మసీద్ కమిటీ ఎన్నిక

మహదేవపూర్, జనవరి 21 : మండల కేంద్రంలోని జామా మసీద్‌లో ఆదివారం ముస్లిం పెద్దలు సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా గయాస్ ఖాన్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ తాజుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ సలావుద్దీన్, కోశాధికారిగా మాజీద్, కార్యవర్గ సభ్యులుగా సయ్యద్ సలీం, మహ్మద్ ఖలీం, సయ్యద్ ఖదీర్, చాంద్ అ హ్మద్ ఖాన్, ముతహర్, ఖాన్, సాధిక్, ముజాహిద్‌ఖాన్, సయ్యద్ ఖాసీం, మీర్జా సబ్జాద్, ఆహ్మద్ బేగ్, అయూబుద్దీన్, సలహాదారులుగా శాహినుల్లా ఖాన్, మహ్మద్ ఖాన్, రఫీ, మహబూబ్, మజహర్‌ను ఎన్నుకున్నారు.

రామాయణం నాటక ప్రదర్శన

కాళే